క్లుప్తంగా

హన్మండ్లుకు తెలుగు వెలుగు పురస్కారం


పురస్కారం అందుకుంటున్న పిన్నింటి హన్మండ్లు

వేములవాడ: సామాజిక సేవలో విశిష్ట సేవలం దించి వేములవాడకు చెందిన పిన్నింటి హన్మం డ్లుకు తెలుగువెలుగు సాహితీ వేదిక ఉగాది పుర స్కారాన్ని అందించింది. ఈనెల 23న హుస్నా బాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కా రాన్ని అందజేసింది.

భక్తులకు వీల్‌చైర్స్ అందజేత



వేములవాడ: వేములవాడ లయన్స్‌క్లబ్ ఆధ్వ ర్యంలో నూతనంగా ఎన్నికైన 320ఎ గవర్నర్ బృందం సోమవారం రాజన్న భక్తులకు మూడు వీల్‌చేర్స్‌ను ఆలయ ఈవో కొప్పుల వినోద్‌రె డ్డికి అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు కటకం శ్రీనివాస్, తీగల వేంకటేశ్వరరావు, మారం కుమార్, రాపెల్లి శ్రీధర్, ఎన్వీ రావు, కోదండ రాములు, మోర బద్రేశం, గుంటుక ప్రకాశ్, వేములవాడ, సిరిసిల్ల, రుద్రంగి క్లబ్‌ల సభ్యు లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలకు ఎంపిక

గంభీరావుపేట: గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్స్ ఫైనలియర్ చదువు తున్న విద్యార్థిని దేవ రవళిక రాష్ట్రస్థాయిలో జరిగే వన్ నేషన్–వన్ ఎలక్షన్, వికసిత్ భారత్, యూత్ పార్లమెంటరీ ఉపన్యాస పోటీలకు ఎం పికైంది. జిల్లాస్థాయిలో కళాశాల నుంచి ఐదు గురు విద్యార్థులు పాల్గొనగా రవళిక రాష్ట్రస్థా యికి ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ తెలిపారు. విద్యార్థినిని ప్రిన్సిపాల్, అధ్యాపకు లు అభినందించారు.

పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఎల్లారెడ్డిపేట: పశు వైద్యశిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి కోరారు. మండలంలోని పదిర గ్రామంలో సోమవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏఎంసీ చైర్‌పర్సన్ సాబేరబేగంతో కలిసి ప్రారంభించారు. రైతులు పాడిపశువు లను పెంచుతూ ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. ప్రతీ రైతు ఇంటి వద్ద కనీసం రెండు పాడిపశువులు ఉండాలన్నారు. మండల పశువైద్యాధికారి రాహుల్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి సునీల్, బ్లాక్ కాంగ్రె స్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపా ధ్యక్షుడు షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు టాస్క్ శిక్షణ


అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్

గంభీరావుపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ అండ్ కేరీర్ గైడ్ విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ ఫైనలియర్ విద్యా ర్థులకు ఆప్టిట్యూడ్ రీజనింగ్‌పై సోమవారం శిక్ష ణ ప్రారంభించారు. శిక్షణా తరగతులు రెండ్రో జులు నిర్వహించనున్నట్లు సెల్ కన్వీనర్ శ్రావ ణ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ నిశాంత్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఆంజనే యులు, ఆది విష్ణు, వాణి, భిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, కృష్ణప్రసాద్, మహేశ్, శైలజ, దీపిక పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు



తంగళ్లపల్లి: సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం లిమిటెడ్ (సెస్) చైర్మన్ చిక్కాల రామా రావు మండలంలోని కస్బెకట్కూర్‌లోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూ జలు చేశారు. చిక్కాలతోపాటు మాజీ సర్పం చుల ఫోరం మండల అధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, యూత్ నాయకుడు బొమ్మ వరం సాయికృష్ణ ఉన్నారు.

ఫిర్యాదులు.. నిరసనలు

- సమస్యలు పరిష్కరించాలని ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన
- వినతిపత్రాలు అందజేత

సిరిసిల్లటౌన్: తమ సమస్యలను పరిష్కరిం చాలంటూ కలెక్టరేట్ ఎదుట సోమవారం ఆం దోళన చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా అపరిష్కృ తంగా ఉన్న సమస్యలను పరిష్కరించి న్యాయంచేయాలని ప్రజాసంఘాలు, ప్రజాప్ర తినిధుల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కలెక్టర్‌కు ఫిర్యాదు లు అందజేశారు.

డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి



ముస్తాబాద్ మండలకేంద్రంలో డిగ్రీ కళాశా లను మంజూరుచేయాలని ముస్తాబాద్‌కు చెం దిన చింతోజు బాలయ్య తెలిపారు. గత ప్రభు త్వం అధికారంలో ఉండగా 2016–17లో మం జూరైనట్లు ప్రకటించారు. ఆచరణలో మాత్రం కాలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమైనా పట్టించుకోని డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయా లని ఏదునూరి రామచంద్రం, భాస్కర్‌చారి తదితరులు కోరారు.

రైతుల సమస్యలు పరిష్కరించండి



పట్టణ పరిధిలోని చిన్నబోనాల రైతుల సమ స్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి సర్వేనంబర్ 164లో స్థలాన్ని కేటాయించాలని మాజీ కౌన్సిలర్ బొల్గం నాగరాజు గౌడ్ కోరారు. రైతులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అం దించారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు తహసీల్దార్ విచారణ జరిపి 164 సర్వేనంబరులో అనువైన స్థలంగా పేర్కొన్నారన్నారు. గ్రామ చెరువు లో పూడిక నిండి నీటినిల్వ సామర్థ్యం తగ్గిందన్నారు. చెరువు ప్రాంతంలోని పొలాలు ఎండిపోతున్నా యని, వెంటనే పూడికతీత పనులు చే పట్టాలని రైతులు బైకని వేణుగోపాల్, మాదుదుల సురేశ్, గోసు కుల మహేందర్, చల్ల రాజు, పరుశురాములు, నరేశ్, తదితరుల కోరారు.

నష్టపరిహారం అందించండి

వడగళ్ల వానతో పంటలు దెబ్బతిన్నాయ ని చందుర్తి రైతు సంక్షేమ సంఘం అధ్య క్షుడు చిలుక పెంటయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో రైతులతో నిర సన తెలిపారు. అకాలవర్షంతో పంటలు దెబ్బతిన్నాయన్నారు. కలెక్టర్ స్పందించి మండలంలో సర్వే చేపట్టి పరిహారం అం దించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అం దించారు. ఇక్కడ ఆర్.రమేశ్, మహేశ్, కిషన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతపై చర్యలు తీసుకోవాలి

జిల్లాలో సామాన్యులపై పిటిషన్ రాగానే కేసులు పెడు తున్న అధికారులు మండలానికి చెందిన కాంగ్రెస్ నేతపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గంభీరావుపేట మండల వాసులు ప్రశ్నించారు. కలెక్టరేట్‌కు తరలొచ్చి మాట్లాడారు. పేదల భూములు కబ్జాలకు పాల్పడుతు న్నాడని, వ్యాపారుల వద్ద మెటీరియల్ తీసుకుని డబ్బు లు ఇవ్వకుండా బెదిరిస్తున్నాడన్నారు. కలెక్టర్ సదరు నేత తీరుపై విచారణ చేపట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని మునక జ్యోతి, మారవేని దేవలక్ష్మి, సుద్దాల సత్తయ్య, హనుమయ్య, కంటె దేవయ్య తదితరులు కోరారు.

ఒకేదేశం – ఒకే ఎన్నికతో ప్రయోజనం


మాట్లాడుతున్న బాలాజీ

కోనరావుపేట: మండలంలోని ధర్మారంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో ఒకే దేశం– ఒకే ఎన్నికపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే దేశం ఒకే ఎన్నికతో దేశానికి ఏ విధంగా ప్రయోజనం ఉందో ప్రజలకు వివరించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. కార్య క్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షు రాలు పల్లం అన్నపూర్ణ, మండల ప్రధాన కార్యద ర్శి బైరగోని సురేశ్ గౌడ్, నాయకులు ఎడ్ల సుధాకర్, చింతల పరుశురాం, ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వీనర్ ఆసరి దేవరాజు, కోకన్వీనర్ సురేశ్, బీజేపీ నాయ కులు జవ్వాజి తిరుపతి, తీగల జయశ్రీ, రవీందర్, వేల్పుల తిరుపతి, వెంకటేశ్ మైలారం, బొల్లారం తిరుపతి, కొమ్ము తిరుపతి, గంగయ్య, విజయ్, అభిషేక్, సాయి, రాములు కార్యకర్తలు ధర్మారం గ్రామస్తులు పాల్గొన్నారు.



చి'వరి'కి మేతగా

గంభీరావుపేట: మండలంలోని పలు గ్రామాల్లో భూగర్భజలాలు అడుగం టడంతో బోర్లు, బావులు వట్టిపోతు న్నాయి. వాటి కింద సాగు చేసిన వరి పంటకు నీరందక ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మండలంలోని పొన్నాలపల్లెలో ఓ రైతుకు చెందిన వరి పొలం ఎండిపోయి ఇలా పశువుల మేతగా మారింది

క్షయవ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి


ఎల్లారెడ్డిపేటలో ర్యాలీ తీస్తున్న వైద్యులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, స్థానిక సామాజిక కేం ద్రం వైద్యులు సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా గ్రామ పురవీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యులు బాబు, రఘు, ఓంకార్, మండల వైద్యాధికారిణి సరియా అంజుమ్, పీహెచ్ఎన్ రజిని, సూపర్‌వైజర్ పద్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉగాది వేడుకలకు రండి



ఎల్లారెడ్డిపేట: మండలంలోని వెంకటాపూర్ శివారు ఓ మౌజయ ఆశ్రమంలో ఉగాది పర్వదినం సంద ర్భంగా ఏర్పాటు చేసిన మహాచండీ యజ్ఞం వేడు కకు హాజరుకావాలని కోరుతూ.. ఆశ్రమ నిర్వాహకు లు సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేశ్ బి. గితే ఆహ్వానపత్రికను అందించారు.

గుండెపోటుతో చిన్నాన్న మృతి.. పరీక్షకు హాజరైన అబ్బాయి


బోనగిరి లక్ష్మిరాజం (ఫైల్)


పదోతరగతి పరీక్షకు హాజరైన శశివర్ధన్

రుద్రంగి : గుండెపోటుతో చిన్నాన్న మృతిచెందగా.. పుట్టెడు దుఃఖంలోనూ అబ్బాయి పదోతరగతి పరీక్షకు హాజర య్యాడు. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బోనగిరి లక్ష్మీరాజం(48) ఆదివారం రాత్రి గుండె పోటుతో మృతి చెందాడు. మృతుడి అన్న కొ డుకు కొడుకు శశివర్ధన్ సోమవారం పుట్టెడు దుఃఖంలోనూ పదోతరగతి పరీక్షకు హాజర య్యారు. పరీక్ష ముగిసిన తర్వాత అంత్యక్రియలు నిర్వహించారు. లక్ష్మీరాజంకు ఇద్దరు కూతుళ్లు. పెద్ద కూతురు భువనేశ్వరీ తలకొరివి పెట్టింది.

ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందజేత


ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందిస్తున్న యువకులు

బోయినపల్లి: మండలకేంద్రానికి చెందిన సురకాని మల్లేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెం దాడు. నిరుపేద కుటుంబం కావడంతో గ్రామస్తు లు స్పందించారు. స్థానిక శ్రీనగర్‌కాలనీ, స్కూల్ అడ్డా మహిళలతో పాటు గ్రామస్తుల విరాళాలతో రూ.50 వేలు పోగు చేశారు. మల్లేశం కూతురు గీతిక (9)పేరున పదేళ్లపాటు కేడీసీసీ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. అనంతుల అంజయ్య, బొజ్జ ప్రభాకర్, పత్రి సంపత్, మెరుపుల గంగాధర్, జలేందర్, మొగులోజి శ్రీకాంత్, గుంటి జలేందర్, తదితరుల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను అందించారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

వేములవాడరూరల్: నూకలమర్రి శివారులో సోమ వారం పేకాటాడుతున్న ముగ్గురిని పట్టుకున్నట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తెలిపా రు.వారి నుంచి రూ. 1800 నగదు స్వాధీనం చేసు కుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇందులో గుగ్లోతు రాజు, పాలకుర్తి శ్రీకాంత్, పాలకుర్తి శ్రీధర్ ఉన్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ డాక్టర్ మృతి


అనిల్‌కుమార్ (ఫైల్)

సిరిసిల్లటౌన్: పట్టణానికి చెం దిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ అనిల్‌కుమార్ చికిత్స పొం దుతూ సోమవారం మృతిచెం దారు. నలభై ఏళ్లుగా వైద్యవృ త్తిలో కొనసాగిన ఆయన కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని బోడుప్పల్ లో ఉంటున్నారు. వారం రోజుల క్రితం తీవ్ర అస్వ స్థతకు గురికాగా అక్కడే ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ సోమవారం ఆస్పత్రిలోనే మృ తిచెందారు. ఆయనకు భార్య జ్యోతి, కుమారుడు సాయిరాం, కూతు రు వెన్నెల ఉన్నారు. పట్టణ ప్రైవేటు ఆస్పత్రి సిబ్బంది అసోసియేషన్ ఆధ్వర్యం లో సోమవారం రాత్రి అంబేడ్కర్ చౌరస్తాలో కొవ్వొ త్తులతో నివాళి అర్పించారు. ఇక్కడ సిరి హాస్పిటల్ శంకర్, లైఫ్ హాస్పిటల్ కొసనగొట్టు నవీన్, జీపీ.నాయక్, శ్రీని వాస్, రమేశ్, బంతిలాల్, సలీం తదితరులున్నారు.

సమస్యలపై ఫిర్యాదు చేయాలి

బోయినపల్లి: మండలంలోని గ్రామాల ప్రజలు వేస విలో నీటి సమస్యలు, ఇతర సమస్యలపై రాతపూ ర్వకంగా ఫిర్యాదులు చేయాలని ఎంపీడీవో భీమ జలయశీల పేర్కొన్నారు. వేసవి సమస్యలపై పం చాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్, వాటర్ గ్రిడ్ ఏఈలతో సోమవారం సమావేశం నిర్వహిం చారు. వేసవి సమస్యలపై ఉద్యోగులు అలసత్వం చేయవద్దన్నారు. ఇంట్రా ఏఈ అభిషేక్‌రావు, వాటర్ గ్రిడ్ ఏఈ మధు, తదితరులు ఉన్నారు.

● 28న ఎన్నికలు

సిరిసిల్లకల్చరల్: సిరిసిల్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఈనెల 28న ఎన్నికలు జరగ నున్నాయి. ఈమేరకు నామినేషన్ల ప్రక్రియ సోమ వారం ప్రారంభమైంది. ఉపసంహరణకు మంగళ వారం కాగా తుది జాబితాను ప్రచురిస్తారు. శుక్ర వారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఓటింగ్ నిర్వహిస్తారు. అదేరోజు ఓట్ల లెక్కింపు అనంతరం విజేతలను ప్రకటించనున్నట్లు ఎన్నికల నిర్వహ ణాధికారి సురభి సత్యనారాయణరావు తెలిపారు.

● అక్రమ కేసులకు భయపడం

వేములవాడ: గత నెలలో మల్కపేట రిజర్వాయర్ నుంచి ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్టతండా గ్రామానికి కాలువ ద్వారా నీరు వదిలారని, మరు సటి రోజు నుంచి సాగునీరు రాక పంటలు ఎండిపో తున్నాయని బీఆర్ఎస్ పార్టీ లీగల్‌సెల్ అడ్వకేట్లు అమృత్‌రావు, లలితారెడ్డి అన్నారు. రైతుల ఇబ్బం దులపై ప్రభుత్వం, విప్ ఆది శ్రీనివాస్‌లను ప్రశ్నిస్తే వేములవాడ పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు అక్రమంగా కేసు పెట్టారన్నారు. అక్రమ కేసులకు భయపడేదిలేదని వారు తెలిపారు. పావనిగౌడ్‌పై కేసు నమోదు చేసిన అంశంపై వారంతా సోమ వారం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి వివరాలు తెలుసుకు న్నట్లు చెప్పారు. తనకు మద్దతుగా నిలిచిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పావనిగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

● ఎమ్మెల్యేకు వినతి

బోయినపల్లి: జిల్లా కేంద్రంలో కురుమ హాస్టల్, కురుమ సంఘం భవనాల నిర్మాణాలకు ఐదెకరాల భూమి కేటాయించాలని కోరుతూ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు ఏనుగుల కనుకయ్య, నాయకు లు సంబ లక్ష్మీరాజం తదితరులు చొప్పదండి, మా నకొండూర్ ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంప ల్లి సత్యనారాయణలకు వినతిపత్రం అందించారు. వీరి వెంట మండల నాయకులు ఉన్నారు.

● గుండెపోటుతో మహిళ మృతి

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లి గ్రామానికి చెందిన అమరం లత (38) గుండెపోటుతో మృతి చెందింది. సోమవారం అస్వస్థతకు గురికాగా కరీం నగర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడే గుండె పోటుతో మృతిచెందింది. మృతురాలి భర్త జనార్దన్ రెడ్డి ఐకేపీ సీసీగా పనిచేస్తున్నాడు. కూతురు నందిత ఇంటర్ రెండో సంవత్సరం, కుమారుడు ఆమన్‌రెడ్డి పదో తరగతి పరీక్షలు రాస్తున్నాడు.

● 27న చలో తహసీల్దార్ కార్యాలయం

బోయినపల్లి: ప్రభుత్వం హామీ మేరకు మహిళా బీడీ కార్మికులకు రూ.4వేలు పింఛన్ అందించాలనే డిమాండ్‌తో ఈనెల 27న చలో తహసీల్దార్ కార్యా లయం ధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ కోరారు. బీడీ కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి తెలపాలని పలువురు మహిళలతో కలిసి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌కు సోమవారం వినతిపత్రం అందిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ లు వెంటనే అమలు చేయాలని కోరారు. ఇక్కడ మహిళా బీడీ కార్మికులు గంగజమున, అనిత, లావ ణ్య, రాధ, రేఖ, నిర్మల, పవిత్ర, రజిత, తదితరులు ఉన్నారు.

● రేషన్ బియ్యం పట్టివేత

ముస్తాబాద్: మండలంలో రేషన్ బియ్యం అక్రమం గా సేకరిస్తూ రెండు ద్విచక్రవాహనాలపై తర లిస్తున్న ఇద్దరిపై సోమవారం కేసు నమోదు చేసి నట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం తుజాల్‌పూర్‌కు చెందిన బొందు గుల రాజు, సతీశ్ రెండు ద్విచక్రవాహనాలపై రేషన్ బియ్యం సేకరిస్తున్నారని ఎస్సై తెలిపారు. రెండు క్వింటాళ్ల బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నామ న్నారు. వాహనాలను సీజ్ చేసి, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.



చందుర్తి: మండలకేంద్రం లోని జెడ్పీ ఉన్నత పాఠ శాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వెళ్లే దారిలో సీసీ రోడ్డు వేశారు. కానీ నడి రోడ్డుపై విద్యుత్ స్తం భాలు ఉండడంతో రాక పోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సీసీ రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగిం చాలని పాఠశాల ఉపా ధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : మహేశ్
సెస్ ఏఈ, చందుర్తి , సెల్ నెంబర్ : 9440814057

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

యారన్ సబ్సిడీ డబ్బులు అందించాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పవర్‌లూమ్ కార్మికులు

సిరిసిల్ల: బతుకమ్మ చీరలు ఉత్పత్తి చేసిన పవర్ లూమ్ కార్మికులకు రావాల్సిన 2023 నాటి పది శాతం యారన్ సబ్సిడీ డబ్బులు వెంటనే అందిం చాలని పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్(సీఐ టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్ కోరా రు. కలెక్టరేట్ ఎదుట సోమవారం నేతకార్మికులతో కలిసి సోమవారం ధర్నా చేశారు. రమేశ్ మాట్లా డుతూ సాంచాల మధ్య కష్టపడి పనిచేసి బట్టనేసే పవర్‌లూమ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి స్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వెం టనే కలెక్టర్ జోక్యం చేసుకుని వారంలోపు సబ్సిడీ డబ్బులు ఇప్పించాలని కోరారు. చీరలు నేసే కార్మికులకు కూలీ ఎంతనో నిర్ధారించకుండా.. పనిచేయించడం ఏమిటని ప్రశ్నించారు. నేతకార్మికు లకు నిత్యం రూ.వెయ్యి కూలీ లభించేలా నిర్ణయిం చాలని కోరారు,

సమ్మెలోకి కార్మికులు

వారంలోగా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పవర్‌లూమ్ కార్మికులు ఏప్రిల్ 1 నుంచి సమ్మెకు సిద్ధమయ్యారు. ఈమేరకు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు వినతిపత్రం అందించారు. నాయకులు కోడం రమణ, నక్క దేవదాస్, గుండు రమేశ్, కూచన శంకర్, బెజుగం సురేశ్, సబ్బని చంద్రకాం త్, మూషం శంకర్, సబ్బని శ్రీకాంత్, చంద్రశేఖర్, రమేశ్, నరేశ్, లక్ష్మీనారాయణ, సుదర్శన్, రవి, రాజు, శేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి సెలవులు ప్రకటించాలి


కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల నిరసన

సిరిసిల్లటౌన్: ప్రభుత్వ పాఠశాలల తరహాలోనే అం గన్‌వాడీ స్కూళ్లకు ఎండాకాలం సెలవులు ప్రకటిం చాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎదురుగట్ల మమత కోరారు. సోమవారం జిల్లా అసోసియేషన్ అధ్వర్యంలో కలెక్టరేట్‌కు వచ్చి మీడియాతో మాట్లా డారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందివ్వాలని, సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఎన్యూమరేటర్లకు డబ్బులు చెల్లించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి కొండికొప్పుల పద్మ, ఉపాధ్యక్షురాలు కల్వకుంట్ల పద్మ, మంజుల, వజ్రమ్మ, జ్యోతి, మాధవి, అంజలి పాల్గొన్నారు.

తండాల్లో ఎక్సైజ్ అధికారుల దాడులు


గుండారంలో బెల్లం పానకాన్ని పారబోస్తున్న ఎక్సైజ్ అధికారులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాజన్నపేట,కి ష్టునాయక్, గుండారంలోని తండాలపై సోమ వారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్సై శైలజ, సీఐ శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో దాడులు చేసి బెల్లం పానకం, నాటుసా రాను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ... తండాలలో నాటు సారా తయారు చేసి విక్రయిస్తున్నారన్న సమా చారం మేరకు దాడులు చేసి 100 లీటర్ల బెల్లం పానకం, 11 లీటర్ల సాటుసారాను పట్టుకున్నట్లు తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేశామన్నారు. దాడుల్లో కరీంనగర్ ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై మాజీద్, సిబ్బంది పాల్గొన్నారు.


సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల ఠాణాలో ఆశా కార్యకర్తల నిరసన

ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టు


తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో..

సిరిసిల్లటౌన్/వేములవాడ/తంగళ్లపల్లి/కోనరావుపేట/బోయినపల్లి/ఎల్లారెడ్డిపేట/గంభీరావుపేట/ముస్తాబాద్/ఇల్లంతకుంట: తమ డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌కు తర లివెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు ముం దస్తు అరెస్టు చేశారు. ఆశా కార్యకర్తల సమస్యలపై చలో అసెంబ్లీ కార్యక్రమం ముట్టడికి తరలిస్తారని వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఫిక్స్‌డ్ వేతనాలు, ఆరోగ్య బీమా, ఉద్యోగాల రెగ్యులరైజేషన్ కోసం తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న తమను అరెస్టు చేయడం సరికాదన్నారు. ఇక్కడ ఆశా కార్యకర్తలు, తదితరులున్నారు.

సన్మానం

వీర్నపల్లి: మండలానికి నూతన తహసీల్దార్‌గా వచ్చిన ముక్తార్ పాషాను సోమవారం బహుజన సమాజ్ పార్టీ నియోజక వర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ కలిశారు. అనంతరం తహసీల్దా ర్‌ను శాలువాతో సన్మా నించారు.